www.aksharadarbar.com
సోమవారం 04, మార్చి 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :31 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05



కాళేశ్వరం విషయంలో... బీఆర్ఎస్ తో కాంగ్రెస్ కుమ్మక్కు..

04

- సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ వర్సిటీని స్థాపించాం..
- వికసిత్ భారత్ కోసం బీజేపీ కృషి
- వచ్చే ఎన్నికల్లో పార్టీ 400 సీట్లలో గెలవాలి.'.
- త్వరలో ఏడు మెగా టెక్స్ టైల్ పార్కులు
- విజయ సంకల్ప సభలో ప్రధాని మోదీ
- ఆదిలాబాద్ లో సభ సక్సెస్..

కకావికలం..!

గులాబీకి ముళ్లబాట..

- తలోదారిలో బీఆర్ఎస్ నేతలు
- కాంగ్రెస్, బీజేపీలోకి వలసల జోరు..
- బీజేపీలోకి మాజీ ఎమ్మెల్యే ఆరూరి
- హస్తం గూటికి వరంగల్ మేయర్, పరకాల, వర్ధన్నపేట చైర్ పర్సన్లు, పలువురు కౌన్సిలర్లు.. టేకుమట్ల జెడ్పీటీసీ కూడా..
- బీఆర్ఎస్ కు మనుగడ లేదని ఇతర పార్టీలోకి..
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ ఖాళీ...
- గులాబీ అధిష్ఠానం ఉక్కిరి బిక్కిరి..

02

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కారు పార్టీ కకావికలం అవుతోంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోరంగా ఓడిపోయింది. దీంతో ఉమ్మడి జిల్లాలో తిరుగులేని పార్టీగా అవతరించిన బీఆర్ఎస్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాలు మినహా మిగిలిన అన్నిచోట్ల కాంగ్రెస్ విజయం సాధించింది. బీఆర్ఎస్ ఓటమి చవి చూడటం ఇప్పుడు ఆ పార్టీ నేతలు తలోదారి వెతుక్కుంటున్నారు. మొన్నటి వరకు గులాబీ నేతలు అడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా సాగిన వారి వ్యవహారానికి ప్రజల తీర్పుతో చెంపపెట్టులా మారింది. ఇన్నాళ్లు అధికారంతో విర్రవీగిన నేతలు.. మళ్లీ అధికారంలోకి వచ్చిన పార్టీలో చేరి తమ కార్యకలాపాలు చక్కదిద్దుకునేందుకు కారు దిగి 'చేయి' పట్టుకుంటున్నారు. మరికొందరు కమల దళంలో చేరుతున్నారు. ఇప్పటికే చాలా మంది నేతలు కాంగ్రెస్, బీజేపీలోకి జంప్ కాగా.. మరికొందరు పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి



వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి!

04

- ప్రధాన మోదీ సమక్షంలో కమలదళంలోకి..
- బలమైన నేతగా గుర్తింపు
- బీఆర్ఎస్ నుంచి కడియం కావ్యకు ఖరారు కావడంతో మనస్తాపం..
- గులాబీ పార్టీలో సరైన ప్రాధాన్యత లేకపోవడంతో నిర్ణయం..
- బీజేపీ నుంచి ప్రకటన తరువాయి.. ప్రచారానికి ఏర్పాట్లు..

బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఇప్పటికే పలువురు ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు కారు దిగి కాంగ్రెస్, కమలం గూటికి చేరుకుంటున్నారు. తాజాగా మరో నేత గులాబీ దళం నుంచి బీజేపీలో చేరారు. వరంగల్ జిల్లా బీఆర్ ఎస్ అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ప్రధాని మోదీ సమక్షంలో సోమవారం బీజేపీలో చేరారు. ఆయన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగే అవకాశం ఉంది. బీజేపీ అధిష్ఠానం ప్రకటనే తరువాయి.. ఆయన ప్రచారానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

మహబూబాబాద్ నుంచి కవిత

- మరో ఇద్దరు సిట్టింగ్‌లకు బీఆర్ఎస్ ఛాన్స్
- ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావు
- ప్రకటించిన పార్టీ అధినేత కేసీఆర్

04

ఠాణాలో బర్త్ డే వేడుకలు

ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేటు కార్యక్రమాలు నిర్వహించకూడదని ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఓ ప్రైవేట్ వ్యక్తి బర్త్ డే వేడుకలు నిర్వహించటం విమర్శలకు తావిస్తోంది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పాల్గొనటం చర్చనీయమైంది. —అక్షర దర్బార్, నిఘా విభాగం

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- తలోదారిలో బీఆర్ఎస్ నేతలు
- కాంగ్రెస్, బీజేపీలోకి వలసల జోరు..
- బీజేపీలోకి మాజీ ఎమ్మెల్యే ఆరూరి..?
- హస్తం గూటికి వరంగల్ మేయర్, పరకాల, వర్ధన్నపేట చైర్ పర్సన్లు, పలువురు కౌన్సిలర్లు..
- టేకుమట్ల జడ్పీటీసీ కూడా..
- బీఆర్ఎస్ మనుగడ లేదని ఇతర పార్టీల్లోకి..
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ ఖాళీ...
- గులాబీ అధిష్ఠానం ఉక్కిరి బిక్కిరి..

కకావికలం..!

గులాబీకి ముల్లబాట..

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి :

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కారు పార్టీ కకావికలం అవుతోంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోరంగా ఓడిపోయింది. దీంతో ఒకప్పుడు ఉమ్మడి జిల్లాలో తిరుగులేని పార్టీగా అవతరించిన బీఆర్ఎస్ భవిష్యత్ నేడు ప్రశ్నార్థకంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాలు మినహా మిగిలిన అన్నిచోట్ల కాంగ్రెస్ విజయం సాధించింది. బీఆర్ఎస్ ఓటమి చవి చూడటం ఇప్పుడు ఆ పార్టీ నేతలు తలోదారి వెతుక్కుంటున్నారు. మొన్నటి వరకు గులాబీ నేతలు అడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా సాగిన వారి వ్యవహారానికి ప్రజల తీర్పుతో చెంపపెట్టులా మారింది. ఇన్నాళ్లు అధికారంతో విర్రవీగిన నేతలు.. మళ్లీ అధికారంలోకి వచ్చిన పార్టీలో చేరి తమ కార్యకలాపాలు చక్కదిద్దుకునేందుకు కారు దిగి 'చేయి' పట్టుకుంటున్నారు. మరికొందరు కమల దళంలో చేరుతున్నారు. ఇప్పటికే చాలా మంది నేతలు కాంగ్రెస్, బీజేపీలోకి జంప్ కాగా.. మరి కొందరు పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

బీఆర్ఎస్ కు షాక్ మీద షాక్..

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ 'గులాబీ'ముళ్లు గుచ్చుకుంటున్నది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రయోగించిన విధానాన్నే తాజాగా కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తుండటంతో కారు పార్టీ ఖాళీ అయిపోతున్నది. పదేళ్లు అధికారంతో దూసుకెళ్లిన కారు అసెంబ్లీ ఎన్నికలతో స్పీడ్ బ్రేక్ పడింది. ఇది తాత్కాలికమే అని బీఆర్ఎస్ అధిష్ఠానం చెబుతున్నా.. కారును శాశ్వతంగా షెడ్డుకే పరిమితం చేయాలని కాంగ్రెస్ స్కెచ్ వేసింది. ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ గేట్లు ఓపెన్ చేసింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చేవారిని చేర్చుకుంటోంది. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వలసలను అరికట్టలేకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకత్వం సైతం ఆలోచనలో పడింది.

ఆపన్న 'హస్తం' కోసం..

అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నాయకుల పరిస్థితి రెక్కలు తెగిన పక్షుల మాదిరిగా అయ్యింది. ఎన్నికల్లో గులాబీ పార్టీ ఘోరంగా ఓడిపోవడంతో నాయకులు తమ భవిష్యత్ వెతుకులాటలో ఉన్నారు. ఇందులో భాగంగా కారు దిగి ఆపన్న'హస్తం'అందుకుంటున్నారు. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ కు రాజీనామా చేసి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి కాంగ్రెలో చేరారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఆరుగురు కార్పొరేటర్లు, ఏడుగురు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. ఇప్పటికే వర్ధన్నపేటకు చెందిన కీలక నేత, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కాంగ్రెస్ లోకి చేరేందుకు రంగం చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన బీఆర్ ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.

పార్టీ మారింది వీరే..

- వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ బీఆర్ ఎస్ పార్టీలో సరైన ప్రాధాన్యత లేదని పార్టీకి గుడ్ బై చెప్పారు. సోమవారం ప్రధాని మోదీ సమక్షంలో బీజేపీలో చేరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు

- వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ అంగోత్ అరుణతోపాటు కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, తదితరులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.
- వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంట వెళ్లి సీఎం రేవంత్ రెడ్డిని కలిసింది. మేయర్ తన కుమారుడు విజయ్ తో కలిసి సీఎంను కలవడం చర్చనీయాంశంగా మారింది. త్వరలో ఆమె కూడా హస్తం గూటికి చేరుకుంటుందని ప్రచారం జరుగుతోంది. కాగా, మేయర్ సుధారాణి మాత్రం అభివృద్ధి పనుల నిమిత్తం కలిసినట్లు చెబుతున్నా.. అంతర్గతంగా పార్టీలో చేరికపై లైన్ క్లియర్ చేసుకున్నట్లు సమాచారం..
- వరంగల్ తూర్పు నుంచి 15 మంది కౌన్సిలర్లు కొండా సురేఖ దంపతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరేందుకు ఆదివారం హైదరాబాద్ వెళ్లారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.
- భూపాలపల్లి నియోజకవర్గంలోని టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మండలంలోని తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు.
- రేగొండ ఎంపీపీ పున్నం లక్ష్మీరవి, ముగ్గురు ఎంపీటీసీలు పార్టీలో చేరారు. తాజాగా సోమవారం మరికొంత మంది కీలక నేతలు కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు.
- పరకాల చైర్ పర్సన్ సోద అనితా రమకృష్ణ తోపాటు తొమ్మిది మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. కార్యక్రమంలో సీనియర్ నేత దొమ్మాటి సాంబయ్య పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం పరకాల జీఎంఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన రేగొండ, గోరికొత్తపల్లి మండలాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై మాట్లాడారు. చట్ట విరుద్ధంగా పనులు చేసే ఏ అధికారిని వదిలిపెట్టేది లేదని, ఆరు గ్యారెంటీలతో పాటు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన 420 హామీలను అమలు చేసే వరకూ పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. గోరికొత్తపల్లిని నూతన మండలంగా ఏర్పాటు చేశామని, అదేవిధంగా కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటుచేసి పాలనను ప్రజలకు అందుబాటులోకి తీసుక వచ్చామని అన్నారు. రేవంత్ రెడ్డి మాయమాటలు నమ్మిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని, కానీ, అనతికాలంలోనే అధికార కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోందని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డి

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు..

హస్తం గూటికి బీఆర్ఎస్ నేతలు

రోజురోజుకూ పెరుగుతున్న వలసలు

అయోమయంలో గులాబీ క్యాడర్

ఉత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో టేకుమట్ల బీఆర్ఎస్ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు పోలవేణి పోశాలు, పులి సునీత అంజిరెడ్డి, నందికొండ శోభ మైపాల్, అడగాలి లత రామారావు, పొలాల సర్వోత్తమ్ రెడ్డి, చింతలపల్లి విజయస్వామి రావు, ఎంపీటీసీలు పప్పుల విజయలక్ష్మి, సంజీవయ్య, ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, గంధం వజ్ర సారయ్య, మాజీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్, మాజీ ఎంపీపీ జయసుధ విష్ణువర్ధన్ రావుతోపాటు నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జీ దీపా దాస్ మున్షి సోమవారం గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ ,టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, నాయకులు వేణురావు, రత్నాకర్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జీ జోడు ప్రదీప్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో ఖాళీ అవుతున్న కారు..

పరకాల, అక్షర దర్బార్ : పరకాలలో రోజురోజుకు బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతూనే ఉంది. సోమవారం పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు పోరండ్ల సంతోష్, బండి రాణి సదానందం, మార్క ఉమాదేవి రఘుపతి, పసుల లావణ్య రమేష్, ఒంటేరు సారయ్య, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, ఏకు రాజు, నడికూడ మండల దళిత బంధు కోఆర్డినేటర్ కోడేపాక కరుణాకర్, రామకృష్ణాపూర్ సర్పంచ్ పెండ్లి రాజు, ధర్మారం సర్పంచ్ గోల్కొండ సదానందం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చేరికలు పదవుల కోసమేనా..?

పరకాల మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు తమ పదవులను కాపాడుకునేందుకే బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదవుల సాధించుకున్న నాయకులు వాటిని కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి..కాగా, త్వరలోనే పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెడతారన్న చర్చ జోరుగా సాగుతోంది..

ఆశ్రమ పాఠశాలలో
మంత్రి సీతక్క తనిఖీ..

అక్షర దర్బార్, ఏటూరునాగారం : ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎందా గ్రామంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలను సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

భూపాలపల్లి ఆర్డీవోగా మంగీలాల్
బాధ్యతల స్వీకరణ..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ సోమవారం విధుల్లో చేరారు. బదిలీల్లో భాగంగా భద్రాచలంలో పని చేస్తున్న ఆయన ఇటీవల భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వచ్చారు. విధుల్లో చేరిన అనంతరం కలెక్టర్ భవేశ్ మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్డీవో మంగీలాల్

మున్నూరు కాపు సంఘం
జిల్లా కమిటీ ఎన్నిక..

అధ్యక్ష, కార్యదర్శులు రాజయ్య, రమేష్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మోతుకూరి రాజయ్య పటేల్, ఉపాధ్యక్షులుగా మాదాసు సుదర్శన్ పటేల్, పొదురాల్ల శ్రీనివాస్ పటేల్, మానెం సంపత్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా నల్ల రమేష్ పటేల్, కోశాధికారిగా పెరక శ్రీనివాస్ పటేల్, కార్యదర్శిగా కూకట్ల మహేంద్ర పటేల్, కార్యదర్శులుగా కోల సమ్మయ్యపటేల్, గాజుల ప్రభాకర్ పటేల్, కార్యవర్గ సభ్యులుగా నైనాల స్వామి పటేల్, జట్టి రవీందర్ పటేల్, రావిశెట్టి సాయికుమార్ పటేల్, చింత నిప్పుల సురేందర్ పటేల్, కదారి శ్రీనివాస్ పటేల్, నల్లవేణి సతీష్ పటేల్, మేడిపల్లి వెంకటేష్ పటేల్ ను నియమించారు.

వివాహ వేడుకకు హాజరైన
ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి : కేశవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గుర్తూరు లక్ష్మి– సుధాకర్ కుమారుడు కిషోర్– ప్రవంతి వివాహ వేడుక వైభవంగా జరిగింది. వేడుకకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రజావాణి దరఖాస్తులను
సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 52 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు. శాఖల వారీగా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా భవన్ నుంచి సిఫార్సు చేసిన సమస్యలకు వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.

ఏర్పాట్లు చేయండి..

అక్షర దర్బార్, పరకాల : రంజాన్ పండుగకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరుతూ సోమవారం కో ఆప్షన్ సభ్యులు ముషీనా ఫాతిమా హమీద్, షబ్బీర్ అలీ పరకాల మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలకు ఇబ్బంది కలుగకుండా మసీదులు, ఖబరస్తాన్ వద్ద శానిటేషన్ పనులు, లైటింగ్ ఏర్పాట్లు చేయించాలని వారు కోరారు.

మహిళా దినోత్సవాన్ని
ఘనంగా నిర్వహించాలి

భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం అన్నారు. సోమవారం తన కార్యాలయంలో సేవా సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 5న బంగ్లాస్ ఏరియా, 6న వెయ్యి క్వార్టర్స్ ఏరియాలో, 7న కృష్ణ కాలనీ క్రీడా మైదానంలో ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న అజ్మీరా తుకారాం

సమావేశంలో ఏరియా స్పోర్ట్స్ సూపర్ వైజర్ పర్స శ్రీనివాస్, సేవా కోఆర్డినేటర్ కే.ప్రవీణ్, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ మల్లిక్ ఉత్తమ్ కుమార్, సేవా సెక్రటరీ లక్ష్మి, సీనియర్ సేవాసభ్యులు అరుణ, కవిత, జ్యోతి రాజేశ్వరి, రజిత, ఉమా, నాగలక్ష్మి పాల్గొన్నారు.

వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి!

- ప్రధాని మోడీ సమక్షంలో కమల దళంలోకి..
- బలమైన నేతగా గుర్తింపు ..
- బీఆర్ఎస్ నుంచి కడియం కావ్యకు సీటు ఖరారు కావడంతో మనస్తాపం..
- గులాబీ పార్టీలో సరైన ప్రాధాన్యత లేకపోవడంతో నిర్ణయం..
- బీజేపీ నుంచి ప్రకటన తరువాయి.. ప్రచారానికి ఏర్పాట్లు..

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి :

బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఇప్పటికే పలువురు ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు కారు దిగి కాంగ్రెస్, కమలం గూటికి చేరుకుంటు న్నారు. తాజాగా మరో నేత గులాబీ దళం నుంచి బీజేపీలో చేరారు. వరంగల్ జిల్లా బీఆర్ ఎస్ అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ప్రధాని మోదీ సమక్షంలో సోమవారం బీజేపీలో చేరారు. ఆయన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగే అవకాశం ఉంది. బీజేపీ అధిష్ఠానం ప్రకటనే తరువాయి.. ఆయన ప్రచారానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

బలమైన నేత అరూరి..

వరంగల్ ఎస్సీ రిజర్వుడు లోక్ సభ స్థానం నుంచి బలమైన అభ్యర్థిని తమ పార్టీ నుంచి బరిలోకి దింపాలనే బీజేపీ నాయకత్వం భావిస్తుంది. దీంతో అరూరి రమేశ్ చేరికకు బీజేపీ అధిష్ఠానం మొగ్గుచూపింది. అరూరికి ఆర్థిక, అంగ బలం ఉంది. దీనికి తోడు మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేత కావడం.. వరంగల్ పార్లమెంట్ పరిధిలో మాదిగ ఉపకులాల్లో ఈ సామాజిక వర్గానికి చెందిన జనాభా అధికంగా ఉండటంతో ఆయనకు కలిసి వస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఆయనను వరంగల్ పార్లమెంట్ బరిలో నిలిపి సీటు కైవసం చేసుకోవాలని బీజేపీ వ్యూహాత్మకంగా పావులు కదిపి సక్సెస్ అయ్యింది. అరూరి చేరికతో వరంగల్ జిల్లాలో బీజేపీ బలోపేతం కానున్నది.

ఇదీ నేపథ్యం..

2009లో స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం అభ్యర్థిగా అరూరి రమేశ్ పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం బీఆర్ఎస్ లో చేరి 2014లో వర్ధన్నపేట నుంచి పోటీ చేసి గెలుపొందారు. మళ్లీ 2018లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి మళ్లీ గెలుపొందారు. 2023 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిపై పోటీ చేసి ఓడిపోయారు. ఓటమిని జీర్ణించుకోలేకపోయిన అరూరి రమేష్ ఎలాగైనా పార్లమెంట్ బరిలో నిలిచి విజయం సాధించాలని తహతహలాడుతున్నారు.. ఇందుకు బీజేపీ నుంచి పోటీ చేస్తే గెలుపు సులభం అవుతుందని భావిస్తున్నారు.

బీఆర్ఎస్ సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని మనస్తాపం..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అరూరి రమేశ్ వర్ధన్నపేట నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. దీంతో వరంగల్ లోక్ సభ బరిలో దిగాలని భావిస్తున్నారు. ఇదే విషయం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాడు. అయితే, అధిష్ఠానం మాత్రం కడియం కావ్యకు టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉండటంతో రమేశ్ విన్నపాన్ని పట్టించుకోలేదు. దీంతో మనస్తాపం చెందిన ఆయన పార్టీ వీడి బీజేపీలో చేరారు. అయితే, కొంతకాలంగా బీఆర్ఎస్ లో తనకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని మనస్తాపం చెందుతున్నారు. తనకు జనంలో వ్యతిరేకత లేకపోయినా.. పార్టీపై ఉన్న వ్యతిరేకతతో ఓడిపోయినట్లుగా భావిస్తున్నారు. దీంతో కమలం వైపు మొగ్గు చూపినట్లు సమాచారం..

ఆపరేషన్ 'తూర్పు'!

- కాంగ్రెస్ లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న 10 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు ..
- నలుగురు మాజీ కార్పొరేటర్లు, 13 డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు సైతం..
- నేడో రేపో సీఎం సమక్షంలో చేరికలు..

అక్షర దర్బార్, వరంగల్ : బీఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పులో తుడిచిపెట్టే అవకాశం కనిపిస్తోంది.. సిట్టింగ్ కౌన్సిలర్లతోపాటు మాజీ కౌన్సిలర్లు, ముఖ్యనేతలు కొండా దంపతుల ఆధ్వర్యంలో హస్తం గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, కేడల జనార్దన్ పద్మ, అయూబ్, గుండేటి నరేందర్, గుండా ప్రకాశ్ రావు తదితరులు అహర్నిశలూ శ్రమించి కొండా దంపతులు వ్యూహాత్మకంగా పార్టీలో చేర్చుకుంటున్నారు. ఈ క్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన 10 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నలుగురు మాజీ కార్పొరేటర్లు, మరో 13 డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సమాచారం. ఈ పరిణామంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ దాదాపు మొత్తం ఖాళీ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది.

బీఆర్ఎస్ తో కాంగ్రెస్ కుమ్మక్కు..

- సమ్మక్క-సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని స్థాపించాం..
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లలో గెలవాలి..
- త్వరలో ఏడు మెగా టెక్స్ టైల్ పార్కులు..
- విజయ సంకల్ప సభలో ప్రధాని మోదీ
- ఆదిలాబాద్ లో సభ సక్సెస్..

అక్షర దర్బార్, ఆదిలాబాద్ : కాళేశ్వరం విషయంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ కుమ్మక్కు అయ్యాయని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. సోమవారం ఆదిలాబాదులో బీజేపీ విజయ సంకల్ప సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ, ఇది ఎన్నికల సభ కాదని, అభివృద్ధి ఉత్సవమని పేర్కొన్నారు. 15 రోజుల్లో 5 ఎయిమ్స్ సంస్థలను ప్రారంభించామని, సమ్మక్క–సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని స్థాపించామని తెలిపారు. హైదరాబాదులో రాంజీ గోండు పేరుతో ఆదివాసీ మ్యూజియం ప్రారంభించామన్నారు. తెలంగాణ రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. దేశంలో త్వరలో ఏర్పాటు చేయనున్న 7 మెగా టెక్స్ టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాళేశ్వరం విషయంలో గతంలో మీరు తిన్నారు, ఇప్పుడు మేం తింటాం అన్నట్లుంది కాంగ్రెస్ పరిస్థితి. ప్రతిక్షణం మీకోసం పని చేస్తా. 140 కోట్ల ప్రజలే నా కుటుంబం. ప్రజల కలల సాకారం కోసం నేను పని చేస్తా. రామమందిర ద్వారాలు తెలంగాణలో తయారయ్యాయి. రాముడి ఆశీర్వాదం తెలంగాణ ప్రజలపై ఎప్పుడూ ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో పార్టీ 400 సీట్లలో గెలవాలి.' అని మోదీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

మానుకోట ఎంపీ అభ్యర్థిగా కవిత

- మరో ఇద్దరు సిట్టింగులకు బీఆర్ఎస్ ఛాన్స్
- ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావు
- అభ్యర్థులను ప్రకటించిన గులాబీ అధినేత కేసీఆర్

అభ్యర్థులను ప్రకటిస్తున్న మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

అక్షర దర్బార్, మహబూబాబాద్ : బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ రావు మరో రెండు పార్లమెంటు నియోజకవర్గాలకు తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. మహబూబాబాద్ నుంచి మాలోతు కవిత, ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావును బీఆర్ఎస్ అభ్యర్థులుగా ఖరారు చేశారు. ప్రస్తుతం వీరిద్దరూ సిట్టింగ్ ఎంపీలు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. రెండు నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ ఈ సమావేశానికి హాజరు కాలేదు. ఆయన తన కుటుంబ సభ్యులతో ఆదివారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోతు కవిత బీజేపీలో చేరుతారని వార్తలు వస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అధిష్టానం ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల నుంచి తమ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించటం రాజకీయంగా చర్చనీయమైంది. ఇక ఆదివారం కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థులుగా బి. వినోద్ కుమార్ , కొప్పుల ఈశ్వర్ పేర్లను కేసీఆర్ ప్రకటించారు.

సాదాసీదాగా మున్సిపల్ బడ్జెట్ సమావేశం..

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో 2024–25 బడ్జెట్ సమావేశం నిర్వహించారు. బడ్జెట్ సమావేశానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా హాజరయ్యారు. కమిషనర్ నరసింహ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని రకాల ఆదాయ వనరుల ఆధారంగా బడ్జెట్ రూపొందించినట్లు తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, రమ్యకృష్ణ, స్రవంతి, మొగిలి, అడప రాము, పూర్ణచారి, రజని, సుజాత, రమాదేవి, గోపి, జయంత్ లాల్, భద్రయ్య, కో అప్షన్ సభ్యులు షబ్బీర్ అలీ, ముఫీనా ఫాతిమా హమీద్, అధికారులు పాల్గొన్నారు.

యాదాద్రి అడిషనల్ కలెక్టర్ పై సస్పెన్షన్ వేటు..

అక్షరదర్బార్, యాదాద్రి : భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ. భాస్కరరావు సస్పెండయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఆయనపై చర్యలకు ఉపక్రమించింది. ఎన్నికల కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇవ్వడంతో అడిషనల్ కలెక్టర్ పై వేటు పడింది. విధులకు సంబంధించి తప్పుడు నివేదిక ఇవ్వడంతో ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంది.